# శక్తి సమావేశాలతో బీజేపీ సత్తా చాటాలి

మొదటి పేజీ తరువాయి..

టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనతో ప్రజలు విసిగిపోయి ఉన్నారని , ఆ ప్రభుత్వాన్ని దీటుగా ఎదుర్కొనేది బీజేపీ ఒక్కటేనని ప్రజలకు స్పష్టంగా అర్థమైందన్నారు. అందుకే కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు బిజెపి శ్రేణులు విశ్రమించవద్దని , ప్రజాక్షేత్రంలో ప్రజలకు అండగా నిలిచి ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలన్నారు. అందులో భాగంగానే త్వరలో బిజెపి ఆధ్వర్యంలో జిల్లాలోని శక్తి కేంద్రాల వారిగా స్ట్రీట్ కార్నర్ సమావేశాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఫిబ్రవరి 10వ తేదీన అసెంబ్లీ కేంద్రంలో స్ట్రీట్ కార్నర్ సమావేశాల ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించాలని, ఇట్టికార్యక్రమానికి నియోజకవర్గంలోని బిజెపి బాధ్యులందరూ హాజరుకావాలని ఆయన సూచించారు.స్ట్రీట్ కార్నర్ సమావేశాల జిల్లా కోఆర్డినేటర్ గా, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి వ్యవహరిస్తారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

ఈ సమావేశంలో బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల్ రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సోమిడి వేణు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధులు జానపట్ల స్వామి, ఎడమ సత్యనారాయణ రెడ్డి, తూర్పాటి రాజు తదితరులు పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి, నాయకులు

బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ సంత్ రవిదాస్ జయంతి వేడుకలు మతమార్పిడులకు వ్యతిరేకంగా ఉద్యమం చేసిన గొప్ప మహనీయుడు శ్రీ సంత్ రవిదాస్ జీ అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు. బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సోమిడి వేణు ఆధ్వర్యంలో ఆదివారం కరీంనగర్లో శ్రీ సంత్ రవిదాస్ జయంతి వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి , బిజెపి శ్రేణులు శ్రీ సంత్ రవిదాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గంగా డిహ కృష్ణారెడ్డి మాట్లాడుతూ మతమార్పిడిలకు వ్యతిరేకంగా సంత్ రవిదాస్ నేతృత్వంలో సాగిన పునరాగమన ఉద్యమంతో మతమార్పిడులు పూర్తిగా ఆగిపోయాయన్నారు. ఆనాడుముస్లిం పాలకులను ఎదిరిస్తూ సంత్ రవిదాస్ మతం మారిన హిందువులను స్వధర్మం లోకి తీసుకువచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. కులతత్వపు అడ్డుగోడలకు వ్యతిరేకంగా , అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం పరితపించిన మహనీయుడు శ్రీ సంత్ రవిదాస్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు.

కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ ప్రవీణ్ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధులు జాన పట్లస్వామి ఎడమ సత్యనారాయణ రెడ్డి, బండ రమణారెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శులు తూర్పాటి రాజు పుల్ల మల్ల ప్రసాద్ అధికార ప్రతినిధి ఎర్రోళ్ల ప్రశాంత్ ట్రెజరర్ వేణుగోపాల్ ఉపాధ్యక్షులు ఎలుక రాజేష్ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కాల్వ పూర్ణచందర్ రెడ్డి నాగుల వెంకటేష్ గౌడ్ పార్టీ కార్యవర్గ సభ్యులు దుర్గం ఆంజనేయులు కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి గోల బాలకృష్ణ చంద్రగిరి వేణు జాడి కనకయ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మైలారం మల్లికార్జున స్వామి జాతర





కెరటం న్యూస్ , మానకొండూర్

గన్నేరువరం మండలంలోని మైలారం గ్రామంలో ఆదివారం మల్లికార్జున స్వామి జాతరలో పాల్గొని స్వామి వారిని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అద్యక్షుడు కవ్వంపెల్లి సత్యనారాయణ వేర్వేరుగా దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారిని ఆలయ క మిటీ సభ్యులు పాల్గొన్నారు. వారి ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు కార్పొరేటర్ తోట రాములు,ఆలయ చైర్మన్ పర్శరాములు, మాజీ సర్పంచ్ సత్యనారాయణ,పురంశెట్టి రమేష్, జాగిరి రమేష్ గౌడ్, సతీష్, దినేష్,అల్లాడి రఘు తదితరులు ఉన్నారు.

## ఘనంగా మత్స్య గీరింద్ర స్వామి జాతర





శంకరపట్నం మండలం కొత్తగట్టులో జరుగుతున్న శ్రీ మత్స్యగిరింద్ర స్వామి జాతరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ వేర్వేరుగా హాజరై స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ వారిని సన్మానించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## బీఆర్ఎస్ వైఫల్యాలను ఎండగట్టాలి

కెరటం న్యూస్ , మానకొండూర్

నీళ్లు ,నిధులు, నియామకాల కోసం కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ కుటుంబ పాలనలో బందీ అయిందని, 9 ఏళ్ల పాలనలో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ., మోసపూరిత హామీలు వాగ్దానాలతో ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న కెసిఆర్ ప్రభుత్వ తీరును , వైఫల్యాలను ఇంటింటికి వివరించాలని, రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని, ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు బిజెపి శ్రేణులు విశ్రమించవద్దని ,కార్యచరణతో ముందు కొనసాగాలని బిజెపి మానకొండూరుఅసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం తిమ్మాపూర్ మండలం అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి అధ్యక్షతన బీజేపీ మండల కార్యవర్గ సమావేశం ఆదివారం మన్నెంపెల్లి గ్రామంలో జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు సరిగ్గా ఏడాది సమయం ఉందని, రాబోయే ఎన్నికల్లో బిజెపి సత్తా చాటడానికి శక్తి కేంద్రాల వారిగా త్వరలో కార్యక్రమాలు జరుగుతాయని, శక్తి కేంద్రాల యూనిట్ గా కార్నర్ మీటింగ్ లు ఉంటాయని తెలిపారు. శక్తి కేంద్రాల సత్తా చూపెట్టడానికి సమయం వచ్చిందని, త్వరలో జరగబోయే కార్నర్ మీటింగ్లలో బూత్ కమిటీని, ప్రజలను భాగసా బీఆర్ ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో లబ్ధి పొందడానికే మోసపూరిత హామీలు వాగ్దానాలతో తెలంగాణ ప్రజానీకాన్ని నమ్మించి మోసం చేసిందన్నారు.తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో నెంబర్ వన్ స్థానంలో ఉందని ఊదరగొడుతున్నారు తప్ప ఆచరణలో అందుకు భిన్నంగా ఉందన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత మన బ్రతుకులు ఎక్కడ కూడా మారలేదని, రెక్కల కష్టమే మిగిలిందని , కెసిఆర్ కుటుంబమే బాగుపడి తప్ప, ఇతర ప్రజానీకం బాగు పడింది లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల రుణమాఫీ, ఉచిత ఎరువులు, నియోజకవర్గాల్లో లక్ష ఎకరాలకు సాగునీరు,



మాట్లాడుతున్న బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్‌రెడ్డి

కేజీ టు పీజీ, దళితులకు మూడు ఎకరాల భూమి, అసెంబ్లీ నియోజకవర్గానికి వంద పడకల ఆసుపత్రి, జిల్లాకు ఓ సూపర్ స్పెషల్ ఆస్పత్రి, మండలానికి ముప్పై పడకల ఆసుపత్రి, 24 గంటల విద్యుత్, డబల్ బెడ్ రూమ్ లు, నిరుద్యోగ భృతి 3016 లాంటి అనేక హామీలను అమలు చేయడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. తెలంగాణఉద్యమ ఆకాంక్షలు, అమరవీరుల ఆశయ సాధనలు, లోగడ టిఆర్ఎస్ ప్రభుత్వ వాగ్దానాలు, హామీల దృష్టి మరలచడానికే కెసిఆర్ బి ఆర్ ఎస్ తో కొత్త నాటకం మొదలు పెట్టారని ఆయన విమర్శించారు. తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న కెసిఆర్ విధానాలను ప్రజలకు వివరించాలని, ప్రభుత్వాన్ని గద్దె దించడానికి బిజెపి శ్రేణులు తగిన కృషి చేయాలన్నారు.ముఖ్యంగా కెసిఆర్ ప్రభుత్వ వైఫల్యాలను బూత్ కమిటీ సభ్యులు, శక్తి కేంద్ర ఇన్చార్జీలు ప్రతి ఇంటికి తీసుక వెళ్లడానికి నేటి నుండి తగిన కార్యాచరణతోముందుకు వెళ్లాలనిఈ సందర్భంగా పిలుపునిచ్చారు. తెలంగాణ లో డబల్ ఇంజన్ సర్కార్ లక్ష్యంగా, కాషాయ జెండా ఎగరవేయడం ధ్యేయంగా నాయకులు కార్యకర్తలు సమిష్టి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,జిల్లా కార్యవర్గ సభ్యులు తమ్మిశెట్టి మల్లయ్య, బూట్ల శ్రీనివాస్, మావురపు సంపత్,సీనియర్ నాయకులు, బూత్ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.